## గణపేశ్వరునికి మహా అన్న పూజ

పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న ములుగు సీనియర్ సివిల్ జడ్జి

పట్టు వస్త్రాలతో స్వామివారికి ప్రత్యేక అలంకరణ



3 లో

నేటి దినపత్రిక
సూర్య
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం । 10 । మార్చి । 2024 । పేజీలు : 8




# ఎవరి గీత ఎట్లుందో...?

కాంగ్రెస్ అభ్యర్థిపై నెలకొన్న ఉత్కంఠ

సినియర్లను నమ్ముకున్న ఆశావహులు

ఫైనల్ లిస్ట్‌లో వరంగల్ అభ్యర్థిని ఖరారు చేస్తారని ప్రచారం

టిక్కెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 09, మేజర్ న్యూస్: వరంగల్ ఎంపి స్థానంపై కాంగ్రెస్ పార్టీలో ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే డజన్ మంది వరంగల్ సీటు కాంగ్రెస్ అధిష్ఠానం తమకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారంటూ ఎవరికి వారే ప్రచా రం చేసుకుంటున్నారు. అయితే అటు పొత్తు



ఇటు కాంగ్రెస్ నుంచి పెద్ద సంఖ్యలో పోటీ చేసేందుకు అభ్యర్థులు ముందుకు రావడంతో వరంగల్ అభ్యర్థిని ఫైనల్ లిస్ట్‌లో ఖరారు చేస్తారనే ప్రచారం కావడంతో పోటికి సిద్ధమైన అభ్యర్థులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అయితే రాష్ట్రంలో పదేళ్ల తరువాత అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ రానున్న లోక్ సభ ఎన్నికల్లోనూ విజయం సాధించాలనే లక్ష్యంతో మిగతా 2లో..

## బీఆర్ఎస్‌లో ముసలం



రెడ్డి నాయకుల రహస్య సమావేశం

నూకల ఆధ్వర్యంలో -నియోజకవర్గపు బలమైన లీడర్లు కాంగ్రెస్‌లోకి జంప్

ఏం చేద్దాం...అంతర్మథనంలో కాంగ్రెస్ క్యాడర్

చేరికలను తిరస్కరిస్తున్న కాంగ్రెస్ క్యాడర్

2 లో

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మార్నేని దంపతులు

కండువా కప్పి ఆహ్వానించిన వేం నరేందర్ రెడ్డి

వర్ధన్నపేట నియోజకవర్గంలో గులాబీకి దెబ్బ

2 లో





## ఓం నమ శివయ..

# కళ్యాణ కమనీయం

అంగరంగ వైభవంగా భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి కళ్యాణ మహోత్సవం

కురవి,మార్చి9 మేజర్ న్యూస్ (సూర్య): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకుని నిర్వహించిన భద్రకాళీ సమేత శ్రీ వీరభ ద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని శుక్రవారం రాత్రి తెల్లవారితే శనివారం 12:30 లకు అంగరంగ వైభవంగా అశేష భక్త జనావళి నడుమ నిర్వహించారు.రాష్ట్రం నలుమూలల నుంచి శుక్రవారం సాయంత్రం వరకు మిగతా 8లో..

### కాంగ్రెస్ పార్టీలో చేరిన

## మార్నేని దంపతులు



వర్ధన్నపేట,మార్చి 9(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణలో అధికారాన్ని కోల్పోయిన తర్వాత బిఆర్ఎస్ పార్టీకి వరుస షాకులు తగులుతున్నాయి. నేతలు ఒక్కొక్కరుగా బిఆర్ఎస్ కు గుడ్ బై చెప్తూతు కాంగ్రెస్, బిజెపి పార్టీలలో చేరుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ కు మరో షాక్ తగిలింది. ఉమ్మడి వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్రావు, ఆయన భార్య, ఐనవోలు ఎంపీపీ మధుమతి బిఆర్ఎస్ కు గుడ్ బై చెప్పారు. తమ అనుచరులతో కలిసి హైదరాబాద్లోని గాంధీ భవన్లో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో మార్నేని దంపతులతో పాటు పలువురు డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ గూటికి చేరారు. వీరికి దీపాదాసమున్షీ మరియు ప్రభుత్వ సలహదారుడు వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్లోకి సాదరంగా ఆహ్వానించారు.గులాబీని వీడి కాంగ్రెస్లోకి చేరిన మార్నేని రవీందర్రావు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావుకు ప్రధాన అనుచరుడు కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ చేరిక అంశం హాట్ టాపిక్ గా మారింది.. మరోవైపు వర్ధన్నపేట నియోజకవర్గంలో బలమైన నేతగా ఉన్న మార్నేని రవీందర్ రావు బిఆర్ఎస్ ను వీడడం ఆ పార్టీకి పెద్ద దెబ్బగానే భావిస్తున్నారు మార్నేని రవీందర్ రావు చేరికతో వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం పెరిగిందని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## డోర్నకల్ బీఆర్ఎస్‌లో ముసలం

**మార్గం సుగమం చేస్తున్న నూకల**

**పార్ల మెంట్ ఎన్నికల నేపద్యంలో మహబూబాబాద్ -**

**నూకల చేరికతో జిల్లాలో కాంగ్రెస్ కు చేకూరనున్న అదనపు బలం**



డోర్నకల్ ప్రతినిధి మార్చి9 మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నియోజకవర్గంలో రాజకీయ పరిణా మాలు మారుతున్నాయి.మరిపెడ మండలం పురుషోత్త మాయగూడెంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత నూకల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని రెడ్డి సామాజికవర్గానికి చెందిన నాయకులంతా రహస్యంగా సమావేశమయ్యారు. బిఆర్ఎస్ పార్టీ నుండి ఓ పార్లమెంటు స్థానం కు టికెట్ ఆశించిన నూకలకు అధిష్టానం ఈ సారి కూడా మొండి చేయి చూపడంతో కారు దిగి చెయ్యందు కోవడానికి సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే నియోజక వర్గంలోని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్,పలు మండలా ల ఎంపిపిలు, సొసైటీ చైర్మన్లు, జెడ్పీటీసీలు, సీనియర్ నాయకులతో నూకల మంతనాలు జరిపినట్లు తెలుస్తోంది. కురవి, చిన్నగూడూరు, డోర్నకల్ మండలాల కాంగ్రెస్ క్యాడర్ ఆయా మండలాల బి ఆర్ ఎస్ నాయకుల చేరికను వ్యతిరేఖించినా నూకల తోడవడంతో మార్గం సుగమం అవుతుందని గ్రహించి వారందరూ నూకలతో మార్చి 17న భారీ కాన్వాయ్ లో హైదరాబాద్ కు బయలు దేరి సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.నూకల నరేష్ రెడ్డి తన అనుమాయుల చేరికతో పార్లమెంటుఎన్నికల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీకి అదనపు బలం చేకూరనుంది.

# ఎవరి గీత ఎట్లుందో...?

మొదటి పేజీ తరువాయి..

ముందుకు వెళ్లుతుంది. ఈ సారి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ ఫలితాల నేపథ్యంలో వరంగల్, హనుమకొండ లోక్సభ స్థానాలు హస్తగతం కావడమే తరువాయి అన్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ సాగుతుంది. మానుకోట ఎంపి అభ్య ర్థిగా మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్‌ను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించగా వరంగల్ ఎంపి స్థానం పై ఉత్కంఠ నెలకొంది. దీంతో వరంగల్ నుండి పోటీకి సిద్దమైన అభ్యర్థులు టికెట్ దక్కించుకుంటే చాలు గెలుపు నల్లేరు మీద నడకే అన్న అభిప్రాయం తోనే పలువురు ఆశావహులు తమ గాడ్ఫాదర్ ల మద్దతు తో గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ప్రధా నంగా సెకండ్ లిస్ట్లో ఉండబోయే అభ్యర్థుల పేర్ల పై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈనెల 11న కాంగ్రెస్ పార్టీ సెకండ్ లిస్ట్ రిలీజ్ చేస్తారని తెలియడంతో వరంగల్ నుండి పోటీ చేయడానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు లాబీయింగ్ చేస్తున్నట్లు పార్టీ నేతలు పేర్కొంటున్నాయి.

### ఫస్ట్ లిస్ట్లో చోటు దక్కని వరంగల్...

తెలంగాణలో మొత్తం 17 లోక్ సభ స్థానాలు ఉండగా ఫస్ట్ లీస్ట్‌లో వరంగల్కు చోటు దక్కలేదు. అనుకున్నట్లుగాఫస్ట్ లీస్ట్లో మాత్రం మానుకోటకు మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్ ను కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేసింది. బంజారా వర్గానికి చెందిన నాయక్ 2009లో దాదాపు 69 వేల మెజార్టీ తో గెలుపొందారు. 2014 లో ఆయన ఓడిపోయారు. కాంగ్రెస్ విడుదల చేసే ఫస్ట్ లిస్ట్‌లో వరంగల్ కు చోటు దక్కుతుందని అందరు భావించారు. అయితే వివిధ సమీకరణాల దృష్ట్యా అభ్యర్థిని ప్రకటింలేదని తెలుస్తోంది. పొత్తులో భాగంగా వరంగల్ తమకు కేటాయించాలని సిపిఐ కోరుతుంది. ఫస్ట్ లిస్టులో మానుకోట ఎంపి సీటు కు మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్‌ను ప్రకటించారు. వరంగల్ సీటు సిపిఐ కేటాయించాలని డిమాండ్ చేస్తుండగా మరో వైపు వరంగల్ స్థానం నుండి సుమారు 42 మంది అభ్యర్థులు పోటీకి దరఖాస్తులు చేసుకున్నారు.

### ఫైనల్ లిస్ట్లో వరంగల్ అభ్యర్థిని ప్రకటిస్తారని ప్రచారం

ఫస్ట్ లిస్ట్‌లో మానుకోటకు బలరాంనాయక్ ను ప్రకటించిన కాంగ్రెస్ అధిష్టానం వరంగల్ అభ్యర్థిని ఫైనల్ లిస్ట్ లో ప్రకటిస్తారానే ప్రచారం జరుగుతుంది. అయితే లోక్ సభ అభ్యర్థుల ఎంపిక పై సీఈసి చర్చించినట్లు పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఇందులో తెలంగాణ నుంచి 9 నుంచి 11 స్థానాలపై చర్చ జరిగినట్లు సమాచారం. వరంగల్ నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు ముందుకు రావడం ఇతర పార్టీలకు చెందిన నేతలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉండడం సినియర్లు పోటీ పడుతున్నందున ఫస్ట్ లిస్ట్లో వరంగల్ ఎంపి స్థానాన్ని పెండింగ్ లో పెట్టినట్లు తెలిసింది. ఈనెల 11న రిలీజ్ కానున్న సెకండ్ లిస్ట్ లో వరంగల్ సీటుకు అభ్యర్థి పేర్లు ప్రకటిస్తారా పెండింగ్ లో ఉంచుతారా అనే దాని పై చర్చ జరుగుతుంది. అయితే వరంగల్ సీటు ఫైనల్ లిస్ట్లో అభ్య ర్థుల ప్రకటన ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

# కాళేశ్వరం పేరుతో వేల కోట్లు దోచుకున్న కేసీఆర్ కుటుంబం



**బీఆర్ఎస్ నాయకుల వైఖరిని చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

పరకాల, మార్చి 09, సూర్య న్యూస్: కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాళేశ్వరం పేరుతో వేల కోట్లు కేసీఆర్ కుటుంబం దోచుకుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి ఆరోపించారు. శనివారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలకుల వైఖరిని చూసి ప్రజలు అసహ్యించుకొని ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడిం చారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం మిగిలు బడ్జెట్‌తో ఏర్పడిన రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని చెప్పారు. నిధులు, నీళ్ల మీద ఉద్యమం జరిగిందని సమైక్యాంధ్రలో జరగని అవినీతి కేసీఆర్ ప్రభుత్వం లో జరిగింది నిజం కాదా అని ప్రశ్నించారు. మేడిగడ్డ వద్ద నాలుగు ఫిల్లర్లు కృంగిపోతే నీళ్లను సముద్రంలోకి వెళ్లగొట్టింది నిజం కాదా అని అన్నారు. గోదావరి జలాలను నిలువునా ముంచింది నిజం కాదా అన్నారు. కేసీఆర్ రైతులను రెచ్చగొడుతున్నారని ఏ ఒక్క సెంటు భూమి ఎండి పోకుండా నీళ్లు ఇస్తామని చెప్పారు. ఎక్కడ కూడా కరెంటు ఇబ్బందులు రైతులకు ఉండవద్దని సిఎంఈడిని కలిసి చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. ముందు చూపు లేకుండా ఇష్టారాజ్యంగా కేసీఆర్ ప్రభుత్వం లో 45వేల కోట్ల పెండింగ్ బిల్లులు పెట్టారని వారికి బిల్లులు ఇవ్వవలసి ఉందన్నారు. పరకాల లో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి కే మూడు బి ల్లులు పెండింగ్ ఉన్నాయని చెప్పారు. అదికాకుండా సర్పంచ్ లను అప్పుల పాలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సమావేశం లో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పరకాల ఎంపిపి స్వర్ణలత, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, దాసరి బిక్షపతి, పంచగిరి జయమ్మ, సోదా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# గణపేశ్వరునికి మహా అన్న పూజ

### పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న ములుగు సీనియర్ సివిల్ జడ్జి

### పట్టు వస్త్రాలతో స్వామివారికి ప్రత్యేక అలంకరణ

### భారీగా తరలివచ్చిన భక్తులు

గణపురం మార్చి 09 మేజర్ న్యూస్ సూర్య: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం కోట గుళ్ళు గణపేశ్వర స్వామికి కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహ అన్న పూజ నిర్వహించారు. పరకాల లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ లలితాదేవి రాజేశ్వర్ ప్రసాద్ దంపతులు మహ అన్న పూజా కార్యక్రమాన్ని నిర్వహించగా ములుగు సీనియర్ సివిల్ జడ్జి తుమ్మల మాధవి ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి జాగరణ అనంతరం ప్రతి సంవత్సరం స్వామివారికి మహా అన్నపూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది ఈ కార్యక్రమాన్ని డాక్టర్ లలితా దేవి రాజేశ్వరప్రసాద్ దంపతులు నిర్వహిస్తున్నారు. మహ అన్న పూజ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక



పూజలు నిర్వహించారు పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు నరేష్ భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.





## ఎస్ఐకి మర్యాదపూర్వంగా కలిసిన బిజెపి నాయకులు



ఖానాపూర్ మర్చి 09, సూర్య న్యూస్: ఖానాపూర్ మండలానికి నూతనంగా విచ్చేసిన ఎస్సై రఘుపతి ని మర్యాద పూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ ఖానాపూర్ మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్,మండల ఇన్చార్జి తడుకా అశోక్ గౌడ్, మరియు మండల నాయకులు బూడిద ముకేష్,కొత్త పెల్లి శ్యామ్,ఈసం లక్ష్మినారాయణ,రజాబోయిన వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సహాయం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబానికి ముబారక్ మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో రూ. 30 వేల ఆర్థిక సహాయాన్ని శనివారం అందించారు. మండలంలోని జల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రహీం పాషా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబానికి ముబారక్ మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో రూ. 30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముబారక్ మైనార్టీ యూత్ అధ్యక్షుడు మహమ్మద్ నజీమొద్దీన్, ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ, కార్యదర్శి మహమ్మద్ సుభాన్, గౌరవ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పురుషుల పొదుపు సమితి అధ్యక్షునిగా గాజుల సతీష్



భీమదేవరపల్లి, మార్చ్ 9 (సూర్య మేజర్ న్యూస్): పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడిగా గాజుల సతీష్ తిరిగి ఎన్నికయ్యారు. శనివారం మండలంలోని ముస్తాపూర్ బిఎంఆర్ గార్డెన్ లో జరిగిన ముల్కనూర్..2 పురుషుల పొదుపు సమితి సర్వసభ్య సమావేశం ఘనంగా గాజుల సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 15/9 వార్షిక నివేదికను ఘనకులు రవీందర్ చదివి వినిపించారు. ముల్కనూర్...2 పురుషులకు సమితి 14 సభ్య సంఘాలతో ఇద్దరు ఉద్యోగస్తులతో 7232 సంఘాల సభ్యత్వంతో కొనసాగుతుంది. సంఘాల ఎన్నికలు సమితి వారు సమితి ఎన్నికలు సహవికాస వారు చేయాలని ఈ సందర్భంగా తీర్మానం చేశారు. అన్ని సంఘాలలో బకాయిదారులను తగ్గించాలని ,కంప్యూటర్స్ ఏఎంసి చేయాలని తీర్మానించారు. సంఘ పరిధిలోని సభ్య సంఘాల యొక్క బకాయి శాతం 12 ఉంటేనే సంఘాలకు అప్పు ఇవ్వాలి. సంఘ పద్ధతులకు సభ్యులు, సమితి పద్ధతులకు సంఘాలు ,సహవికాస పద్ధతులకు సమితిలు కట్టుబడి ఉండాలని తీర్మానించడమైనది. సమితి పరిధిలోని అన్ని సంఘాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. కొత్తకొండ గ్రామంలో సమితికి స్థలం కొనాలని సమితి పాలక వర్గం ఏకగ్రీవంగా తీర్మానించారు. సంఘ పాలకవర్గముకు శిక్షణ తరగతులు నిర్వహించాలని తోపాటు తదితర అంశాలను ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సమావేశం అనంతరం అధ్యక్షుడిగా తిరిగి 11 వ సారి గాజుల సతీష్ తిరిగి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా అల్లం శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సహవికాస కోశాధికారి ఎర్రబెల్లి రేవతి, సహవికాస డివో సుమలత, డి ఎ ఈశ్వర్ ,సంఘ పరిధిలోని సంఘాల అధ్యక్షులు అల్లం శ్రీనివాస్ ,ఎల్జిబొంద య్య, మండల రాజు ,బొల్లంపల్లి చిన్న రాములు, భూక్యచంద్రు ,బర్రె ప్రతాప్ రెడ్డి, తమ్మునూరి నాగరాజు, కొలుగూరి సుధాకర్ ,అయిత రవీందర్, నిమ్మల శ్రీనివాస్, గుర్రపు కుమారస్వామి, గోపగోని సుమన్, చింత రమేష్ లతోపాటు నూతనంగా సంఘ ఎన్నికైన అధ్యక్షులు ,సంఘ పాలకవర్గ సభ్యులు, ఘనకులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా శక్తితోనే సమాజాభివృద్ధి

### బిఎఫ్ఎస్ అధ్యక్షులు ప్రసన్నకుమార్

పెద్దవంగర, మార్చి9 మేజర్ న్యూస్ (సూర్య): మహిళా శక్తితోనే అన్ని రంగాల్లో సమాజాభివృద్ధి సాధ్యమని బిఎఫ్ ఎస్ అధ్యక్షులు పెదపూడి ప్రసన్నకుమార్ అన్నారు శుక్రవారం మండలంలోని గంట్లకుంట గ్రామంలో బెస్ట్ ఫ్రెండ్ సొసైటీ–2003 కొడకండ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సహకారంతో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పదివేల విలువచేసే మహిళలకు కుట్టు మిషన్ తో పాటు రూపాయలు పదివేల నగదు ప్రోత్సాహక చెక్కులను అందించి శాలువాలతో బిఎఫ్ఎస్ ప్రతినిధులతో కలిసి సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో మహిళా శక్తికి అన్ని రంగాల్లో మంచి స్థానం కల్పించడంతో పాటు రక్షణ కల్పించాలన్నారు మహిళలు సైతం స్వశక్తిగా ఎదిగేలా ప్రత్యేక లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు బి ఎఫ్ ఎస్ సమాజంలో ఎన్నో మంచి సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని గుర్తు చేశారు ప్రతి ఒక్కరూ నవ సమాజంలో సేవా దృక్పథంతో ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో బి ఎఫ్ ఎస్ సొసైటీ ప్రతినిధులు అశోక్ రాజు, సంధ్యారాణి మమత సమ్మక్క సౌజన్య స్వరూప గోపి నరేష్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చేయూత అందించిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు నాయిని వెంకటేశ్వర్లు



గూడూరు మార్చి 9 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని చిట్యాల గడ్డ కు చెందిన జున్నూరు వెంకన్న కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా రిటైర్డ్ టీచర్ నాయిని వెంకటేశ్వర్లు జున్నూరు వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబానికి ఆత్మస్థైర్యాన్ని కల్పిస్తూ ఆర్థిక సహాయంగా 50 కేజీల సన్నబియ్యాన్ని అందించారు ఈ కార్యక్రమంలో రాస మల్లయ్య యాకయ్య తొగరి ఎల్లయ్య వేముల శ్రావణ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిని కలిసిన మాజీ జెడ్పీటిసి వెంకటేశ్వర్లు



నెల్లికుదురు మార్చి9 మేజర్ న్యూస్(సూర్య) పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపికైన పోరిక బలరాం నాయక్ నిఅత్యధిక మెజారిటీతో విజయం వరిస్తుందనిమాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం హైదరాబాద్ బలరాం నాయక్ నివాసంలో మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు,గ్రామ శాఖఅధ్యక్షులు రత్నపురంయాకయ్య,గడ్డం అరుణ్ కుమార్,మండల వర్కింగ్ ప్రెసి డెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్ లుబలరాం నాయక్ కి పుష్ప గుచ్చం అందజేసిశాలువాతో సత్కరించిశుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీజడ్పిటిసి వెంకటేశ్వర్లు మాట్లాడుతూరాబోయే ఎంపీ ఎలక్షన్లలోబలరాం నాయక్ గెలుపు కోసంకార్యకర్తలు అహర్ని శలు పనిచేసే అత్యధిక మెజారిటీతోవిజయభేరి మోగిస్తామని అన్నారు.

## కుష్టు నిర్మూలన కార్యక్రమంపై అవగాహన



### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ వెంకటేశ్వర్ రావు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఈనెల 11 సోమవారం నుండి 24వ తేదీ వరకు 14 రోజులపాటు కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సంపూర్ణంగా సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు శివాజీ, లింగమూర్తి, సురేందర్, వైద్య సిబ్బంది వసుమతి, మాధవి, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

## జీరో కరెంట్ బిల్లును ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అమీనాబాద్ గ్రామంలో శనివారం కాంగ్రెస్ నాయకులు జీరో కరెంట్ బిల్లు ను ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తామని చెప్పిన ప్రకారంగా అమీనాబాద్ గ్రామంలో జీరో కరెంట్ బిల్లును మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ సిద్దన రమేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తుందని అన్నారు.మరి కొన్ని రోజుల్లో గృహ లక్ష్మి పథకం లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి కార్యాచరణ మొదలవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, మాజీ సర్పంచ్ బండి బాలరాజు,మాజీ ఉపసర్పంచ్ ఊరుకొండ లింగస్వామి, మాజీ వార్డ్ సభ్యులు దయ్యాల లింగమూర్తి, మురహరి లలితశంకర్, చీర అశోక్, మేడి హైమా సుధాకర్, అమీనాబాద్ సొసైటీ డైరెక్టర్ మల్లాడి వీరారెడ్డి, పత్తినాయక్ తండా గ్రామ అధ్యక్షుడు భానోతు రవికుమార్ ,ఊరుగొండ రాజ్ కుమార్, అమ్మ చిరంజీవి, మరాటి శ్రీను, అమ్మ అయిలయ్య, బండి సారయ్య, సింగరబయిన రాజు, నరిగె కుమార్,బానోత్ విజయ్, సముద్రాల యాకయ్య, కొండోజు రమేష్,దుదిగాని రమేష్, అన్న స్వామి,ఐత తిరుపతి,ఉరుగొండ సాంబయ్య,మునుకుంట్ల సారయ్య,బానోత్ మోహన్, పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడిగా జాటోత్ హుస్సేన్ నాయక్



గూడూరు మార్చి 9 మేజర్ న్యూస్ (సూర్య): గూడూరు మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఎస్టి కమిషన్ సభ్యుడిగా నియామక ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వ గిరిజన మంత్రిత్వ శాఖ ఈయన నియామకం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పత్తి నాయక్ తండాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నెహ్రూ యువ కేంద్రీయ ఆధ్వర్యంలో జిల్లా యూత్ ఆఫీసర్ చింతాల అన్వేష్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారి శక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం మండలంలోని పత్తి నాయక్ తండాలో నారి శక్తి కార్యక్రమాన్ని నెహ్రూ యువ కేంద్ర యూత్ కోఆర్డినేటర్ జాటోత్ వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. నారి శక్తి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్న మహిళలతో 1కెరన్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో గెలిచిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బానోత్ మోహన్, శ్రీనివాస్, జాటోత్ వెంకన్న, నాగరాజు, నర్సింహా, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా సమావేశాన్ని విజయవంతం చెయ్యండి



### అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్

భీమదేవరపల్లి, మార్చి 9 (సూర్య మేజర్ న్యూస్) భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల కార్యకర్తల సమావేశంలో పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ అధ్యక్షతన సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బండి సంజయ్ ని అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ రెండు పార్టీలు తిరుగుబాటు భీమదేవరపల్లి మండలం నుంచే మొదలు కావాలని సూచించారు. అదేవిధంగా కేంద్ర పథకాలను నరేంద్ర మోడీ పేద బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలి అని అన్నారు.

ఈ నెల 12 ఎల్బీ స్టేడియంలో మధ్యాహ్నం 12 గంటలకు జరిగే అమిత్ షా బూత్ సమ్మేళనం సమావేశాన్ని విజయవంతం చేయాలని , పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గండు సారయ్య,దొంగల కొమురయ్య, ఉసకోయిల కిషన్, ప్రధాన కార్యదర్శులు గుండెల్లి సదానందం. శ్రీరామోజు శ్రీనివాస్, అంబీర్ కవిత, దొంగల వేణు, పిల్లి రవీందర్, తీగల రాజు, బండారి కర్ణాకర్, పొడపర్తి రమేష్, మోలుగు సంపత్, సింగం రాజేందర్, సదానందం, భైరవోయినా అనిల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న
# బయ్యారం మండల ప్రజలు

### మెరుగైన వైద్యం కోసం మనీషాకు
### 50,000 వేల ఆర్థిక సాయం అందజేత
### సాయం చేసిన వారికి నేనెప్పుడూ రుణపడి ఉంటా
### మాకు అండగా నిలబడ్డ మిత్ర బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు
### పోతురాజు మనీషా నాగరాజు



బయ్యారం మార్చి 9 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల,ఎస్సీ కాలనీకి చెందిన పోతురాజు మనీషా గత కొంతకాలంగా తీవ్రమైన నరాల బలహీనత వ్యాధితో బాధపడుతూ, హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో చికిత్స నిమిత్తం హాస్పిటల్ లో చేరింది. వారిది రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబ వారిది. కూలి చేసి బ్రతికే ఆ కుటుంబానికి మనిషా కు సరైన వైద్యం అందించే స్తోమత లేక వారి పరిస్థితి, వర్ణణాతీతంగా మారింది. ఇదే విషయం తెలుసుకున్న, బయ్యారం మిత్రబృందం సభ్యులు వారి ఆధ్వర్యంలో, వివిధ సామాజిక మాధ్యమాలలో, మనిషా ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని మన బయ్యారం మన ఆడబిడ్డ మనమే కాపాడుకుందాం.ఆర్థిక సాయం చేద్దామనే శీర్షికతో దాతల సహాయం కోసం మెసేజ్ పెట్టారు. అలా మెసేజ్ పెట్టిన వెంటనే ఎంతోమంది బయ్యారం మండల ప్రజలు, పెద్దలు, దాతలు, మానవతవాదులు, నాయకులు, ప్రజాప్రతినిధులు,అధికారులు, వ్యాపారస్తులు, మానవతదృక్పథంతో స్పందించి, పోతురాజు మనిషా నాగరాజు కుటుంబానికి సహాయ సహకారాలు అందించారని. సహాయ సహకారాలు అందించిన వారందరికీ పేరు పేరునా బయ్యారం మిత్రబృందం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ నేపథ్యంలోనే గత కొన్ని రోజులుగా సామాజిక మద్యమాల్లో నుంచి వచ్చిన డబ్బులు అన్నిటిని, బయ్యారం మిత్రబృందం వ్యవస్థాపకులు తుడుం రాజేష్ ఆధ్వర్యంలో, గత కొంతకాలంగా హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో, చికిత్స పొందుతున్న పోతురాజు మనీషా ను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, బయ్యారం మండల ప్రజలు అందించినటువంటి ఆర్థిక సహాయాన్ని ఈరోజు నిమ్స్ హాస్పిటల్లో వారి భర్త నాగరాజు కు 50,000/- రూపాయలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు తుడుం వీరభద్రం, గంట శ్రీనివాస్, హెచ్చు రమేష్, సోమవరపు రవి, జినక లక్ష్మీనారాయణ,పోతురాజు రాజశేఖర్, మరియు బయ్యారం మిత్ర బృందం సభ్యులు, కొమిరె జనార్ధన్, శెట్టి థామస్, మరికంటి నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ఆకర్ష్ పాలకుర్తిలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో భారీ చేరికలు

తొర్రూర్ మార్చ్ 9 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమాండ్ల .ఝాన్సీ రాజేందర్ రెడ్డి ,ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ .పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన 100 మంది వివిధ మండలాల బి.ఆర్.ఎస్ .పార్టీ శ్రేణులు.. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జ్ ,ఝాన్సీ రాజేందర్ రెడ్డి ,ఆధ్వర్యంలో ఆపరేషన్ ఆకర్ హస్తము వైపు చూస్తున్న బి.ఆర్.ఎస్ .పార్టీ శ్రేణులను పాలకుర్తి నియోజకవర్గం లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేసే దిశగా ప్రయత్నం లో బాగంగా బి.ఆర్.ఎస్ .నుంచి కాంగ్రెస్ పార్టీకి వచ్చే నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఇంచార్జ్.. దేవరపులం మరియు కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బి.ఆర్.ఎస్ మాజీ సర్పంచులు మాజీ ఎం.పీ.టీసీ.లు వివిధ హోదాలో ఉన్న చైర్మన్లు బి.ఆర్.ఎస్. పార్టీకి రాజీనామా చేసి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో చేరినారు .ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం లోని మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజంలో స్త్రీలుప్రతి రంగంలో రాణించాలి
### ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి
### ఘనంగా అంతర్జాతీయమహిళా దినోత్సవ వేడుకలు



నెల్లికుదురు మార్చి 9 మేజర్ న్యూస్(సూర్య): నేటిపరుగుల ప్రపంచంలో స్త్రీలు ప్రతిరంగంలో రాణించాలనిఎంపీపీ ఎర్రబెల్లి మాధవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోనిఅమూల్య గార్డెన్స్ లోమయూరి మండల సమాఖ్య అధ్యక్షురాలు కవితఆధ్వర్యంలో అంతర్జాతీయమహిళా దినోత్సవ వేడుకలలోభాగంగా మహిళలకు ెరుగు పందెం, స్కిప్పింగ్ పోటీలు నిర్వహించి,గెలిచిన వారికి షీల్డు బహుకరించారు. వేడుకలలో భాగంగాఅంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు మహిళలు అందరూ కలిసి ఎంపిపి ఎర్రబెల్లి మాధవికిఘనంగా సత్కారం చేశారు.అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి రంగంలో మహిళలఅత్యధిక అవకాశాలు దక్కుతున్నాయని అవకాశాలను ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు.ఒక మహిళ అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదనినమ్మకంతో అడుగువేస్తే విజయం తప్పక వరిస్తుందని అన్నారు.మహిళఇంట బయటఅనేక రకాల పాత్రలు పోషిస్తూఅందరి అవసరాలు తీరుస్తూ,సమాజంలో గుర్తింపు తెచ్చుకుంటుందని కొని యాడారు. కార్యక్రమంలో ఏపిఎంవరదయ్య, పుష్పలతసిఎ, విఓఎ, అంగన్వాడిటిచర్లు,ఆపరేటర్లు,విఓ ఓబిలు తదితరులు పాల్గోన్నారు.



# కామ్రేడ్ రాయల రవన్న ఆశయ సాధన కొరకు పోరాడాలి




### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చెన్నారావుపేట
### నెక్కొండ సంయుక్త మండలాల కార్యదర్శి అడ్డూరి రాజు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి, భారత విప్లవోద్యమ నేత అమరుడు కామ్రేడ్ రాయల రవన్న అలియాస్ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం ప్రజలంతా విప్లవోద్యమంలో భాగస్వాములు కావాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) చెన్నారావుపేట- నెక్కొండ సంయుక్త మండలాల కార్యదర్శి అడ్డూరి రాజు పిలుపునిచ్చారు.శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో కామ్రేడ్ రాయల రవన్న 8వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా అడ్డూరి రాజు మాట్లాడారు.భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం, సమ సమాజమే లక్ష్యంగా 48 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ భారత విప్లవోద్యమంలో నిత్య చిరస్మరణీయుడని తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల మధ్య కుల, మత విద్వేషాలు రగిలించి మతోన్మాద ఫాసిజాన్ని పెంచి పోషిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పది సంవత్సరాల మోడీ పాలనలో ప్రజల స్వేచ్ఛ, ప్రజాస్వామ్య హక్కులు, దేశ లౌకిక వ్యవస్థ మనుగడ ప్రమాదకరములో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతులను అణచివేస్తూ మతోన్మాద నిరంకుశ ఫాసిస్టు విధానాలను అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వానికి ప్రజలంతా వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.తాడిత పీడిత ప్రజల రాజ్యం కోసం ప్రజలంతా విప్లవోద్యమాల్లో క్రియాశీలక భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు జవహర్ లాల్, మనోహర చారి, రాజేందర్, శేఖర్, అల్లం నారాయణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలి




## జిల్లా అధ్యక్షుడు ఓంకార్

తొర్రూర్ మార్చ్ 9 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ డివిజన్ కేంద్రంలో బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించాలని ఈ ఉద్యోగుల సంఘం మహబూబాబాద్, . జిల్లా .అధ్యక్షులు. దొంతొజు..ఓంకార్ పిలుపునిచ్చారు. శనివారం డివిజన్. కేంద్రంలోని స్థానిక జడ్పీ.హెచ్.ఎస్ .పాఠశాలలో హెచ్.ఎం .జిల్లా. లక్ష్మీనారాయణ చేతుల మీదుగా బీసీ ఉద్యోగుల సంఘం నూతన డైరీ లను ఆవిష్కరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఓంకార్ మాట్లాడుతూ బి.సీ ఉద్యోగులు ఐక్యంగా ఉద్య మించ డానికి ఈ సంఘం ఏర్పడిందన్నారు .బీ.సీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని క్రిమి లేయర్ ను వెంటనే రద్దు చేయాలని ,ఈ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్లు జరుగుతున్న నష్టాన్ని తమిళనాడు తరహాలో 50% పరిమితిని ఎత్తివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు .బీ.సీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గునిగంటి .శ్రీనివాస్ .జిల్లా కార్యవర్గ సభ్యులు కొరివి. సుధాకరా.చారి.ఉల్లి. విద్యాసాగర్ డివిజన్ బాధ్యులు పోలోజు శ్రీనివాస్ దాసరి చంద్రమౌళి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

### మల్లికార్జున స్వామి ఆలయ కమిటీలో

## వేలేరుకి ప్రాధాన్యత ఇవ్వాలి

### వేలేరు యాదవ యువసేన యూత్ ఉపాధ్యక్షులు బంక శ్రీనివాస్ యాదవ్



వేలేరు మార్చి 09సూర్య న్యూస్: వేలేరు మండలం లోని మల్లికుదుర్ల గట్టు మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ లో మండల కేంద్రమైన వేలేరు నుండి ప్రాధాన్యం కల్పించాలని యాదవ యూత్ ఉప అధ్యక్షుడు బంక శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు.మహాశివరాత్రి పర్వదిన పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఆలయ ఉత్సవ కమిటీ లో మండల కేంద్రమైన వేలేరు నుండి కనీసం ఒక్కరికి కూడా ప్రాధాన్యా లేకపోవడం విడ్డురంగా ఉందన్నారు.యాదవుల కుల దైవమైన గట్టు మల్లికార్జున స్వామి ఆలయం లో యాదవులకే పెద్దపీటవెయ్యాలని డిమాండ్ చేసారు.గతం లో వేలేరు నుండి ఆలయ కమిటీ లో డైరెక్టర్ గా ఒకరికి ప్రాధాన్యం ఇచ్చేవారని, ఈ ఏడాది ఆలయ కమిటీ లో మండల కేంద్రమైన వేలేరు నుండి ఒక్కరికి కూడా ప్రాధాన్యం ఇవ్వకపోవడం విమర్శలు దారితిస్తుందని పేర్కొన్నారు.ఇప్పటికైనా దేవాదయ శాఖ అధికారులు వేలేరు నుండి ఒక్కరికి ప్రాధాన్యం కల్పించాలని అదికూడా యాదవ కులస్తులకే ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమం లో యాదవ యువసేన యూత్ ఉపాధ్యక్షుడు బంక శ్రీనివాస్ డబ్బేట సంపత్ యాదవ కుల పెద్దలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## హరీష్‌రావు మాటలు అది అంతకరం



మహా ముత్తారం మార్చి 9 మేజర్ న్యూస్ సూర్య: వేతనజీవులను ఏసీ రూమ్ లలో కూర్చొని జీతాలు తీసుకుంటున్నారు అని హరీష్ రావు అనడం వారి విజ్ఞతకే వదిలేద్దామని కాంగ్రెస్ నాయకులు రూబిన్ అన్నారు. శనివారం మాట్లాడుతూ. బూ90 శాతం మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు కనీసం ఫ్యాన్ కూడా ఉండదని అన్నారు.బూనెల నెల పనిచేసి తీసుకునే వేతనంకు సంక్షేమ పథకాలతో ముడిపెట్టడం ఎంత వరకు సబబో హరీష్ రావు కే తెలియాలి. బూఉద్యోగులు అంటే తమలాగా కూలిపోయే ప్రాజెక్టులు (కాళేశ్వరం) కట్టే వాళ్ళు అనుకుంటున్నారెమో, బూప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్ళేది ఉద్యోగులు, మరియు ఉపాధ్యాయులుఅని తెలియజేశారు. బూరాక్షస రాజకీయం అంటే ఇదేనేమో ఓట్ల కోసం ఒక్కరిని నిందించి లబ్ది పొందాలనుకోవడం దుర్మార్గం, బూతెలంగాణ పేరు చెప్పుకొని వేల కోట్లు దండుకొని ఇవ్వాళా ఈ విధంగా మాట్లాడం దారుణమని తెలిపారు.బూతెలంగాణ కోసం సకలజనుల సమ్మెలో పాల్గొని పోరాటాలు జరిపి తెలంగాణ తెచ్చింది వారి కోసమే అన్నట్టుంది అని అన్నారు.బూఅయన నీటిపారుదల శాఖ మంత్రిగా కూలిపోయే ప్రాజెక్టులు కడితే అది రైతులకు అన్యాయం చేసినట్టు కదా, ఉద్యోగులకు జీతాలు ఇస్తే రైతులకు అన్యాయం చేసినట్టు ఇది ఎక్కడి విడ్డురమో తెలుపాలని ఆయన అన్నారు.




## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐకి సన్మానం

మహాముత్తారం మార్చి 9 మేజర్ న్యూస్ సూర్య : శంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలనికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించిన వివిధ కుల సంఘాల నాయకులు కార్యక్రమంలో జయశంకర్ జిల్లా గిరిజన నాయకుడు రుబిన్ నాయక్ , దేవ్ సింగ్ నాయక్, నేతకాని సంఘం నాయకుడు తలారి శేఖర్, శీను, రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు అదుర్స్





హనుమకొండ టౌన్, మార్చి 09 , సూర్య న్యూస్: విజయ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ స్కూల్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా రామాలయం హాల్, భీమారం నందు ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారులు నృత్య పదర్శన చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ గుడి, భీమారం చైర్మన్ సత్తి రెడ్డి , విజయ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ స్కూల్ మాస్టర్ మధుబాబు నృత్య ప్రదర్శన ఇచ్చిన ప్రతి ఒక్క చిన్నారిని అభినందిస్తూ , చిన్నారుల పట్ల తల్లిదండ్రులు ఇస్తున్న ప్రోత్సాహాన్ని కొనియాడు తూ చిన్నారులకు ప్రశంసా పత్రములను బహుకరించినారు, తదుపరి మాస్టర్ మధుబాబు ను ఘనంగా సత్కరించారు.



## చిట్యాల ఎస్ఐగా శ్రవణ్ కుమార్

చిట్యాల, మార్చి 9 మేజర్ న్యూస్: చిట్యాల నూతన ఎస్సైగా జి శ్రావణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన జంగిలి రమేష్ భూపాల్ పల్లి జిల్లా సీసీఎస్ ఎస్ఐగా బదిలి కాగా జిల్లా సిసిఎస్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రావణ్ కుమార్ ను చిట్యాల ఎస్సైగా జిల్లా ఎస్పీ నియమించారు. శ్రవణ్ కుమార్ శనివారం పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శ్రవణ్ కుమార్ ను పోలీస్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రలు కాపాడడంలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని, తనకు మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు.



# కుల మతాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## సుమారు రెండు కోట్లతో టేకుమట్ల నుండి నవాబుపేట వరకు తారు రోడ్డు నిర్మాణ శంకుస్థాపన

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



టేకుమట్ల మార్చి 09 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కులమతాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శనివారం అన్నారు.ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామంలో కబరస్థాన్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ నిర్మాణం , 108 వాహనం కోసం షెడ్డు నిర్మాణం , సుమారు రెండు కోట్ల రూపాయలతో టేకుమట్ల నుండి వయ అంకుషాపూర్ సోమనపల్లి సుబ్బక్క పల్లి నవాబుపేట వరకు తారు రోడ్డు నిర్మాణానికి భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు పూర్తికాగానే టేకుమట్ల వయా అంకుషాపూర్ సోమన్నపల్లి సుబ్బక్క పల్లి నవాబుపేట మొగుళ్లపల్లి పరకాలకు మళ్లీ బస్సు సర్వీస్



పునరుద్ధరణ కొనసాగుతుందని ఆయన అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో గడిచి రోజులలో నాలుగు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేశామని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో గ్రామాలలోని మౌలిక సదుపాయాలైన అంతర్గత సిసి రోడ్లకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ ( ఐతు ) జడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు వైనాల రవీందర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూనేటి రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోట గట్టయ్య,కత్తి సంపత్,లింగంపల్లి కిరణ్ రావు,కూర వెంకటరాజిరెడ్డి, నాంపల్లి వీరేశం, ఎండి కమురుద్దీన్,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల యశ్వంత్, ఆరేపల్లి మాజీ సర్పంచ్ గజ్జి సుజాత రమేష్ , వెలిశాల మాజీ సర్పంచ్ చింతలపల్లి విజయ స్వామి రావు ,దుబ్యాల మాజీ ఎంపీటీసీ సభ్యులు పోలు దాసరి రాజేశం ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట గట్టయ్య,వంగ నరేష్, కొయ్యల చిరంజీవి , ఎల్లవేన రాజేందర్, దాసరి కుమారస్వామి ,మచ్చ ప్రభాకర్, జంగ మధుకర్ ,ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మోరి బ్రిడ్జ్ పైప్ లైన్ పనులు త్వరగాపూర్తి చేయాలి



## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ, మార్చి 09, మేజర్ న్యూస్ : నయింనగర్ మోరి బ్రిడ్డ్ విస్తీర్ణం పైపు లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నా యిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ నయింనగర్ లో ఉన్న పెద్ద మోరిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులతో కలిసి సంద ర్శించారు. నాలా పనులను పరిశీలించారు. నాలా విస్తీర్ణం సైడ్ వాల్స్ పెద్ద మోరి బ్రిడ్జ్ విస్తీర్ణం పైపు లైన్ ఏర్పాటు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నో ఏళ్లుగా వర్షాకాలంలో నయిమ్ నగర్ ప్రాంత ప్రజలు వరదలతో ముంపుకు గురై ఎన్నో బాధలు అవస్థలు అస్తి నష్టాలు, ప్రాణనష్టాలు ఎదుర్కొం టున్నారని తెలిపారు. మరోసారి వర్షాకాలంలో ఎలాంటి నీటి ఇబ్బం దులు ఉండకూడదని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డి ఈలు, ఏఈలు, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు, నల్ల సత్యానారాయణ, పల్లె రాహుల్ రెడ్డి, ముస్తాక్ నేహాళ్, ప్రదీప్ కుమార్, తడక సుమన్, నిఖిల్ , సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో

# ఉచిత ఆర్థోపెటిక్ వైద్య శిబిరం

పరకాల, మార్చి 09, సూర్య న్యూస్: పరకాల వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో ఈనెల 10 ఆదివారం (నేడు) ఉచిత ఆర్థోపెటిక్ వైద్య శిబిరంను ఏర్పాటు చేసినట్లు గందె రవి తెలిపారు. డాక్టర్ కొము రవెల్లి రాకేష్ ఆధ్వర్యంలో ఆదివారం పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్స్‌లో ఉచిత ఆర్థోపెటిక్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. శ్రీకార హాస్పిటల్స్ హైదరాబాద్ డాక్టర్ కొమురవెల్లి రాకేష్ ఆధ్వర్యంలో బోన్ డెన్సిటీ టెస్ట్ ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో స్వర్ణ గార్డెన్స్లో నిర్వహిస్తున్న ఉచిత ఆర్థోపెటిక్ వైద్య శిబిరాన్ని పట్టణ, డివిజన్ ప్రజలు ఉపయోగించుకోవాలని గందె రవి తెలిపారు

# నేడు బీఆర్ఎస్ ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమావేశం

పరకాల, మార్చి 09, సూర్య న్యూస్ : పరకాల బీఆర్ఎస్ పార్టీ పట్టణ స్థాయి సమావేశం ఈనెల 10 ఆదివారం (నేడు) పరకాల పట్టణంలో పద్మశాలి భవన్ లో ఏర్పాటు చేసినట్లు పరకాల బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మడికొండ శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరవుతారని చెప్పారు. సమావేశానికి మున్సిపల్ కౌన్సిలర్లు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు , కార్యకర్తలు హాజరై సమావేశాన్ని విజ యవంతం చేయాలని మడికొండ శ్రీను తెలిపారు.

# ఓం నమః శివాయ..

# కళ్యాణ కమణీయం..





మొదటి పేజీ తరువాయి..

భక్తులు తరలివచ్చారు. వీరభద్రస్వామి నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఆలయం ఎదుట, స్వామి, అమ్మవారి ఆలయాల్లో భారీ క్యూలు ఏర్పాటు చేయడంతో భక్తులు బారులుదీరారు.ఆలయం చుట్టు భక్తులు ప్రదక్షిణలు చేశారు. ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ జరుగబోవు మహాజాతరనుద్దేశించి పలు మార్లు సమీక్షలు నిర్వహించి, ఏర్పాట్లను పరిశీలించిసంభధిత అధికారులను ఆదేశించారు జాతరకు వచ్చే భక్తులకు ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, ఈఓ సత్యనారాయణలు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక శావలో భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామిని అందంగా అలంకరించగా శుక్రవారం రాత్రి 7గంటలకు గ్రామ శావకు బయలు దేరాడు ఆనావాయితీ ప్రకారం కురవి ఎస్ ఐ బైరు గోపి శావను మోసి ఊరేగింపును ప్రారంభించారు .కల్యాణ వీరభద్రస్వామిని ఒక శావలో, భద్రకాళీ అమ్మవారిని మరో శావలో ప్రతిష్ఠించి ఆలయం చుట్టు ప్రదక్షిణల ఆనంతరం రోప్ పార్టీ బందోబస్తు సహాయంతో గ్రామసేవకు తరలి వెళ్లారు. గ్రామ పంచాయతీ వద్ద రెండు శావలు విడిపోగా. గ్రామం లోని గండిమైసమ్మ వద్ద రెండు శావలు ఎదురె దురుగా వచ్చి కలిశాయి. కల్యాణభద్రుడు, భద్రకాళీ అమ్మవారి తరపున గ్రామ పెద్దలు మేము గొప్ప అంటే మేము గొప్ప అంటూ వాదోపవాదాలు నడుమ కట్నకానుకలను మాట్లాడారు. భక్తులు దివిటీ లు వెలిగించి ఎదుర్కోలు నిర్వహించారు.కల్యాణ వీరభద్రుడు, భద్రకాళీ సమేతంగా నాగమయ్య ఆలయ ప్రాంగణంలోని కల్యాణ మండపానికి చేరుకున్నారు.మండపం చుట్టూ మూడు మార్లు ప్రదక్షిణం చేసి సింహాసనంపై కూర్చుండబెట్టారు. కల్యాణం జరిపించే వేదపండితులు మండపానికి విచ్చేయగా. జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ దంపతులు ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, ట్రైనీ ఐపిఎస్ పండరి చేతన్ కుమార్, డిఎస్పీ తిరుపతి రావు, ఆర్టీఓఅలివేలు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రావణపు సత్యనారాయణ వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి, స్వామి వారికి నూతన పట్టువస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను శిరస్సు పై నుంచుకుని కల్యాణ మండపానికి కదిలి వచ్చారు. ప్రదక్షిణల అనంతరం స్వామి వారికి, అమ్మవారికి తీసుకువచ్చిన వస్త్రాలను, తలంబ్రాలనుఅర్చకుల కుఅందచేశారు. వేదపండితులు నిర్ణయించిన సుమూహూర్తంలో కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. పండితులు క్రతువును ఘనంగా నిర్వహించారు .గణపతి పూజతో ప్రారంభమైన కళ్యాణ క్రతువు ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని స్వామి వారి కల్యాణం జరిపిస్తున్నట్లు అర్చకులు తెలిపారు . శుద్ధి పుణ్యా హవాచనం, పీఠశుద్ధి తదితర పూజాదికాలు నిర్వహించి, కంకణధారణ, వెండి యజ్ఞోపవీతం, ఉపనయనం కావించారు.ఆలయ అధికారులు తెచ్చిన పుష్పహారాలను , పట్టు వస్త్రాలను స్వామి వారికి అలంకరించారు. అమ్మవారికి కంకణధారణ, నూతన వస్త్ర మదుపర్క ద్వయంను సమర్పించారు. శివ మానస పుత్రుడు వీరభద్రస్వామి, పార్వతి అంశితురాలు భద్రకాళి అమ్మవారికి పాలక మండలి, ఆలయ అధికారులు, అతిథులచే స్వామి వారికి, అమ్మవారికి పట్టు పీతాంబ్రాలు సమర్పించారు.జీలకర బెల్లం, మంగళసూత్ర ధారణ, అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు.స్వామివారు అమ్మవారి మెడలో మంగళసూత్ర ధారణ కావించారు. తలంబ్రాలు అర్చకస్వాములు సమర్పించారు. దీంతో పెళ్లి క్రతువు ముగిసింది.శ్రీవీరభద్రస్వామి కల్యాణ మహోత్సవాన్నితిలకిం చేందుకు తరలివచ్చే భక్తుల కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.మహ బూబాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎమ్ శివప్రసాద్ ఆధ్వర్యం లో నలుమూలల నుంచి జాతరకు వస్తున్న భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా బస్సులు నడిపించారు.డీఎంహెచ్ ఓ డాక్టర్ అంబరీష ఆధ్వర్యంలో జాతరలోభక్తులకువైద్యసేవలందించారు.ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేశారు. క్యాంపులను డిప్యూటీ డీఎంహెచ్ఓ పర్యవేక్షిం చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు విరాజిత, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీ రాంనాథ్ కేకన్ నేతృత్వంలో, డీఎస్పీ తిరుపతి రావు, సీఐ సర్వయ్య ,ఎస్ఐ బైరుగోపి మొత్తం మూడు వందల మంది సిబ్బంది తో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. కురవి జాతరలో భక్తులకు చిరాకు పుట్టిస్తు యువకులు బూరలు ఊదుతూ మహిళలను, యువతిలను మరింతగా ఇబ్బంది పెట్టారు.





# వరంగల్ ఎంపీ టికెట్ దొమ్మటి సాంబయ్యకే ఇవ్వాలి

### భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

### పరకాల యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ

### కన్వీనర్ మాదాసి శ్రీధర్

ఆత్మకూర్ మార్చి 09, (సూర్య న్యూస్): కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుంచి బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన కృషివలడు దొమ్మటి సాంబయ్య కే వరంగల్ ఎంపీ కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని పరకాల యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కన్వీనర్, కేయూ జేఏసీ నాయకులు మాదాసి శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అసెంబ్లీ ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా కృషిచేసి ఎమ్మెల్యేల గెలుపు కోసం కీలక పాత్ర పోషించిన వ్యక్తి దొమ్మటి సాంబయ్య అని అన్నారు. గత 10 సంవత్సరాల నుంచి పార్టీ కోసం ఏలాంటి పదవులు లేకున్నా కూడా గ్రామ గ్రామాన తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. పార్టీ కోసం అన్ని వదులుకొని పనిచేసిన దొమ్మటి సాంబయ్య కే వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని, ప్రభుత్వాన్ని కోరారు. దొమ్మటి సాంబయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకొని రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామని అన్నారు. ఏ సమావేశంలో నియోజకవర్గ యూత్ కార్యదర్శి పోలేపాక వినోద్ ,అక్కంపేట యూత్ అధ్యక్షులు సిలువేరు రాజు, మండల యూత్ నాయకులు మాదాసి అనిల్ కుమార్,వార్డు సభ్యులు సిలువేరు ప్రసంగి,యూత్ నాయకులు మంద ప్రవీణ్, సీనియర్ సిలువేరు రవి, స్వామి,మొండయ్య, సారయ్య, ఎలీషా, సదానందం, మల్లేష్,రవి,ప్రభాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

